రుణగ్రహీతలకు ఎస్బీఐ షాక్



ముంబై, జూలై 15: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) తమ రుణగ్రహీతలకు షాకిచ్చింది. ఆయా కాలవ్యవధులతో కూడిన రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్టు సోమవారం ప్రకటించింది. ఈ క్రమంలోనే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్-బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లదాకా పెంచింది. ఎంసీఎల్ఆర్ అంటే.. కనీస రుణ రేటు. దీనికంటే తక్కువ వడ్డీరేటుకు బ్యాంకులు రుణాలివ్వరాదు. ఎస్బీఐ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం పెరిగిన వడ్డీరేట్లు వెంటనే అమల్లోకి వస్తాయి.

ఈఎంఐల భారం

ఎస్బీఐ తీసుకున్న తాజా నిర్ణయంతో ముఖ్యంగా వాహన, గృహ రుణాలు ప్రియమైపోయాయి. ఇప్పటికే ఆటో, హోమ్ లోన్లపై వడ్డీ రేట్లు మోయలేనంతగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీటి ఈఎంఐలు మరింత పెరిగాయి. కరోనా మహమ్మారి ప్రభావంతో బలహీనపడ్డ దేశ ఆర్థిక వ్యవస్థను బలపర్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 2020లో వడ్డీ రేట్లను గణనీయంగా తగ్గించిన విషయం తెలిసిందే. దీంతో అంతా రుణాలు తీసుకున్నారు. అయితే కరోనా పరిస్థితులు అదుపులోకి రావడం, మరోవైపు ద్రవ్యోల్బణం విజృంభించడంతో ధరలను కట్టడి చేయడానికి సెంట్రల్ బ్యాంక్ వడ్డీరేట్లను పెంచుకుంటూపోయింది. వరుస ద్రవ్యసమీక్షల్లో వడ్డనల వల్ల రెపో రేటు గరిష్ఠంగా 6.50 శాతానికి చేరింది. నిరుడు ఫిబ్రవరిలో ఆఖరిసారిగా పెంచగా.. అప్పట్నుంచి రెపో అక్కడే ఉంటున్నది. దీంతో బ్యాంకులూ, ఇతరత్రా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలూ తమ రుణాలపై వడ్డీరేట్లను ఆ మేరకు పెంచేశాయి. ఫలితంగా వడ్డీరేట్లు తక్కువగా ఉన్నాయని రుణాలు తీసుకున్నవారిపై ఇప్పుడు నెలవారీ వాయిదాల భారం మోయలేని విధంగా తయారైంది. ఇది ఎస్బీఐ రుణగ్రహీతలపై ఇంకా పెరిగిందిప్పుడు. నిజానికి గత నెల జూన్‌లోనూ ఎంసీఎల్ఆర్‌ను ఎస్బీఐ 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. దీంతో అన్ని కన్జ్యూమర్ లోన్లు ఖరీదెక్కాయి.

ఎస్బీఐ రుణాలపై పెరిగిన వడ్డీరేట్లు (శాతాల్లో)

కాలవ్యవధి	ప్రస్తుత ఎంసీఎల్ఆర్	మారిన ఎంసీఎల్ఆర్	పెరుగుదల
ఓవర్‌నైట్	8.10	8.10	యథాతథం
ఒక నెల	8.30	8.35	5 బేసిస్ పాయింట్లు
3 నెలలు	8.30	8.40	10 బేసిస్ పాయింట్లు
6 నెలలు	8.65	8.75	10 బేసిస్ పాయింట్లు
ఏడాది	8.75	8.85	10 బేసిస్ పాయింట్లు
2 ఏండ్లు	8.85	8.95	10 బేసిస్ పాయింట్లు
3 ఏండ్లు	8.95	9.00	5 బేసిస్ పాయింట్లు

మారని ఈబీఎల్ఆర్

ఎస్బీఐ ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఈబీఎల్ఆర్) 9.15 శాతం+సీఆర్పీ, బీఎస్పీగానే ఉన్నది. అన్ని గృహ రుణాలకు ఈ రేటే లింకై ఉంటుంది. సిబిల్ స్కోర్ ఆధారంగా ఖాతాదారులు తీసుకున్న రుణాలపై వడ్డీ రేట్లు 8.50 శాతం నుంచి 9.65 శాతం మధ్య ఉంటాయి. ప్రాసెసింగ్ ఫీజు తీసుకున్న రుణంలో 0.35 శాతానికి సమానంగా ఉంటుంది. దీనికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అదనం. అయినప్పటికీ మొత్తంగా కనీస ఫీజు రూ.2,000, గరిష్ఠం రూ.10,000గానే ఉంటుంది. ఇక గత ఏడాది జూన్ 15 నుంచి ఎస్బీఐ బేస్ రేటు 10.40 శాతంగానే ఉంటున్నది. అలాగే ఈ ఏడాది జూన్ 15 నుంచి బ్యాంక్ వార్షిక బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు (బీపీఎల్ఆర్) 15.15 శాతంగా మారిన విషయం తెలిసిందే.

రాష్ట్ర మార్కెట్లోకి అపాచీ సరికొత్త బైకు

ధర రూ.1.20 లక్షలు

హైదరాబాద్, జూలై 15: టీవీఎస్ మోటర్.. రాష్ట్ర మార్కెట్లోకి సరికొత్త అపాచీ 160 సిరీస్ డార్క్ ఎడిషన్‌గా విడుదల చేసింది. వీటిలో టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 మాడల్ ధర రూ.1,09,990, అపాచీ ఆర్టీఆర్ 160 4వీ మాడల్ ధర రూ.1,19,900గా నిర్ణయించింది. ఈ సందర్భంగా కంపెనీ బిజినెస్ హెడ్ విమల్ సుంబ్లే మాట్లాడుతూ.. 160 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో రూపొందించిన ఈ రెండు మోటర్‌సైకిళ్లు 17.6 పీఎస్ 9250 శక్తిని వ్వనున్నదని, యువతకు నచ్చే విధంగా వీటిని రూపొందించినట్లు చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. DRM/వర్క్స్/SC/86-101/2024/OT/తేది: 12-07-2024 PUB0674

దిగువ పనుల కోసం క్రింది సంతకం దారుచే భారత రాష్ట్రపతి తరపున 13-08-2024న 14.00 గంటల వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

1. **ఇ-టెండరు నం.** 86_CO_SC_24_OT **పని పేరు:** సికింద్రాబాద్ స్టేషన్ వద్ద 3 స్టాబ్లింగ్ లైన్స్ యొక్క ఏర్పాటు. **సుమారు టెండరు విలువ (రూ):** 5,10,57,460/-, **బయానా (రూ):** 4,05,300/-, **నెలలలో పూర్తిచేయవలసిన కాలం:** 06, **నెలలలో నిర్వహణ కాలం:** 36.

2. **ఇ-టెండరు నం.** 87_CR_SC_24_OT **పని పేరు:** WD-SC-KZJ సెక్షన్:DEN/సెంట్రల్/SC అధికార పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్ & KZJ స్టేషన్ల వద్ద ఆప్రాన్ లైన్స్‌లో PSC స్లీపర్స్‌కు ప్రతిపాదిత మరమ్మతులు. **సుమారు టెండరు విలువ (రూ):** 1,83,35,015/-, **బయానా (రూ):** 2,41,700/-, **నెలలలో పూర్తిచేయవలసిన కాలం:** 08, **నెలలలో నిర్వహణ కాలం:** 06.

3. **ఇ-టెండరు నం.** 88_S_SC_24_OT **పని పేరు:** KZJ-KI సెక్షన్:Sr.DEN/సౌత్/SC అధికార పరిధి క్రింద ADEN/MDR సెక్షన్‌లో 18 కి.మీ.ల పొడవు కొరకు GNN మరియు CVV స్టేషన్ల మధ్య మూడవ లైన్ 3వ లైన్ ట్రాక్‌కు సంబంధించి బ్రిడ్జ్ నం. 736, 738, 744, 751A, 755, 757 వద్ద 3వ లైన్ పోర్షన్ కోసం ఎర్త్ రిటైనింగ్ వాల్ నిర్మాణం. **సుమారు టెండరు విలువ (రూ):** 1,33,04,458/-, **బయానా (రూ):** 2,16,600/-, **నెలలలో పూర్తిచేయవలసిన కాలం:** 09, **నెలలలో నిర్వహణ కాలం:** 36.

4. **ఇ-టెండరు నం.** 89_S_SC_24_OT **పని పేరు:** KZJ-KI, DKJ-MUGR & MTMI-JNPD సెక్షన్లు: Sr.DEN/సౌత్/SC అధికార పరిధి క్రింద KZJ-KI, DKJ-MUGR & MTMI-JNPD సెక్షన్‌లో ట్రాన్స్‌ప్లామేటిక్ రోబోటిక్ వెల్డర్ టెక్నాలజీ ఉపయోగిస్తూ CMS క్రాసింగ్స్ యొక్క సిటు రీ కండిషనింగ్ ప్రతిపాదన. **సుమారు టెండరు విలువ (రూ):** 60,99,575/-, **బయానా (రూ):** 1,22,000/-, **నెలలలో పూర్తిచేయవలసిన కాలం:** 12, **నెలలలో నిర్వహణ కాలం:** (80 Gmt లేదా ఒక సంవత్సరం ఏది ముందు అయితే అది).

5. **ఇ-టెండరు నం.** 90_W_SC_24_OT **పని పేరు:** WD-SC సెక్షన్: వికారాబాద్- SC-WADI సెక్షన్ (OOT)లో వికారాబాద్ యార్డ్ వద్ద ఇప్పటికే ఉన్న ఇసుక హంప్ లైన్‌ను 185 మీటర్ల వరకు SC ఎండ్ వైపు పొడిగించడం. **సుమారు టెండరు విలువ (రూ):** 64,36,572/-, **బయానా (రూ):** 1,28,800/-, **నెలలలో పూర్తిచేయవలసిన కాలం:** 06, **నెలలలో నిర్వహణ కాలం:** 06.

6. **ఇ-టెండరు నం.** 91_NW_SC_24_OT **పనిపేరు:** SW (1) కల్లుపూర్ వద్ద ML నుండి HL వరకు PF-01 పెంచడం. SW(2) HER వద్ద స్టేషన్ భవనం యొక్క రిహాబిలిటేషన్. SW (3) BIDR వద్ద పార్శిల్ ఆఫీస్ కొరకు అదనపు గది యొక్క నిర్మాణం మరియు BIDR వద్ద పార్శిల్ ఆఫీసుల పునఃనిర్మాణం. **సుమారు టెండరు విలువ (రూ):** 3,78,43,672/-, **బయానా (రూ):** 3,39,300/-, **నెలలలో పూర్తిచేయవలసిన కాలం:** 12, **నెలలలో నిర్వహణ కాలం:** 36.

7. **ఇ-టెండరు నం.** 92_NW_SC_24_OT **పనిపేరు:** PDPL-NZB & VKB-PRLI సెక్షన్లు: DEN/NW/SC అధికార పరిధి క్రింద PDPL-NZB & VKB-PRLI సెక్షన్‌లో ట్రాన్స్‌ప్లామేటిక్ రోబోటిక్ వెల్డింగ్ టెక్నాలజీ ఉపయోగిస్తూ CMS క్రాసింగ్స్ యొక్క ప్రతిపాదిత సిటు రీకండిషనింగ్. **సుమారు టెండరు విలువ (రూ):** 57,92,790/-, **బయానా (రూ):** 1,15,900/-, **నెలలలో పూర్తిచేయ వలసిన కాలం:** 12, **నెలలలో నిర్వహణ కాలం:** (80 Gmt లేదా ఒక సంవత్సరం ఏది ముందు అయితే అది).

8. **ఇ-టెండరు నం.: 93_NW_SC_24_OT, పనిపేరు** : SW 1) ADEN/KRMR సబ్ డివిజన్ పరిధిలో LPJL స్టేషన్ యొక్క LPJL క్రూ రెస్ట్ రూమ్, టాయిలెట్స్ మరియు సర్క్యులేటింగ్ ఏరియా నవీకరణ, **సుమారు టెండరు విలువ:** రూ. 55,93,431/-, **బయానా** : రూ. 1,11,900/-, **పూర్తిచేయు కాలం:** 09 నెలలు, **నిర్వహణ కాలం:** 06 నెలలు.

9. **ఇ-టెండరు నం.: 94_W_SC_24_OT, పనిపేరు** : WD-SC సెక్షన్: SW-1) ADEN/VKB సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/VKB సెక్షన్‌లో DRR-RPK స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై కి.మీ. 90.20 నుండి 129.40 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకల విధ ట్రాక్ పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా). SW-2) ADEN/VKB సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/LPI సెక్షన్‌లో TLPR RC PT స్టేషన్ల మధ్య సింగిల్ లైన్ పై కి.మీ. 0.00 నుండి 4.75 వరకు మరియు RPK-SNF స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై కి.మీ. 120.40 నుండి 174.65 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకలవిధ ట్రాక్ పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా), SW-3) VKB-PRLI సెక్షన్: ADEN/KVB సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/ZB సెక్షన్‌లో VKB-MTV స్టేషన్ల మధ్య సింగిల్ లైన్‌పై కి.మీ. 0.00 నుండి 64.72 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకలవిధ ట్రాక్ పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా). **సుమారు టెండరు విలువ:** రూ. 2,94,93,562/-, **బయానా** : రూ. 2,97,500/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలం:** లేదు.

10. **ఇ-టెండరు నం.: 95_W_SC_24_OT, పనిపేరు** : WD-SC సెక్షన్: SW-1) ADEN/TDU సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/SEM సెక్షన్‌లో WD-NAW స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై కి.మీ. 3.00 కి.మీ. 47.00 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకల విధ ట్రాక్ పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా). SW-2) ADEN/TDU సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/TDU సెక్షన్‌లో NAW-DRR స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై కి.మీ. 47.00 నుండి 90.20 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకలవిధ ట్రాక్ పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా), **సుమారు టెండరు విలువ:** రూ. 2,52,43,615/-, **బయానా** : రూ. 2,76,300/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలం:** లేదు.

11. **ఇ-టెండరు నం.: 96_CR_SC_24_OT, పనిపేరు** : SC-KZJ సెక్షన్: SW-1) ADEN/N/KZJ సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/CR/KZJ సెక్షన్‌లో GNP-KZJ స్టేషన్ల మధ్య BPQ-KZJ బైపాస్ లైన్, KZJ-WL బైపాస్ లైన్ మధ్య UP & DN లైన్ల పై కి.మీ. 300.13 నుండి 324.89 వరకు. ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకల విధ ట్రాక్ పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా). **సుమారు టెండరు విలువ:** రూ. 1,28,61,992/-, **బయానా** : రూ. 2,14,400/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలం:** లేదు.

12. **ఇ-టెండరు నం.: 97_CR_SC_24_OT, పనిపేరు** : SC-KZJ సెక్షన్: SW-1) ADEN/N/KZJ సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/ALER సెక్షన్‌లో WP-GNP స్టేషన్ల మధ్య UP & DN లైన్ల పై కి.మీ. 252.60 నుండి 300.13 వరకు. ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకల విధ ట్రాక్ పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా). **సుమారు టెండరు విలువ:** రూ. 1,19,81,845/-, **బయానా** : రూ. 2,10,000/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలం:** లేదు.

13. **ఇ-టెండరు నం.: 98_CR_SC_24_OT, పనిపేరు** : SC-KZJ సెక్షన్: SW-1) ADEN/East/SC సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/GT సెక్షన్‌లో MLY-WP స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై కి.మీ. 202.30 నుండి 252.60 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకల పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా). **సుమారు టెండరు విలువ:** రూ. 1,60,14,743/-, **బయానా** : రూ. 2,30,100/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలం:** లేదు.

14. **ఇ-టెండరు నం.: 99_CR_SC_24_OT, పనిపేరు** : WD-SC-KZJ & SNF-MLY సెక్షన్: SW-1) ADEN/East/SC సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/SC సెక్షన్‌లో SNF-MLY స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై కి.మీ. 10.40 నుండి 22.03 వరకు మరియు UP & DN లైన్లపై కి.మీ. 190.30 నుండి 202.30 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకల పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా). **సుమారు టెండరు విలువ:** రూ. 78,11,174/-, **బయానా** : రూ. 1,56,300/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలం:** లేదు.

15. **ఇ-టెండరు నం.: 100_CR_SC_24_OT, పనిపేరు** : WD-SC-KZJ & SNF-MLY సెక్షన్: SW-1) ADEN/East/SC సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/SNF సెక్షన్‌లో SNF-MLY స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై కి.మీ. 0.00 నుండి 10.40 వరకు మరియు UP & DN లైన్లపై కి.మీ. 174.65 నుండి 190.30 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ పనులు మరియు సకల పనులు (భద్రతా సంబంధ ట్రాక్ ఐటంలు కాకుండా). **సుమారు టెండరు విలువ:** రూ. 1,20,01,347/-, **బయానా** : రూ. 2,10,100/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలం:** లేదు.

16. **ఇ-టెండరు నం.: 101_W_SC_24_OT, పనిపేరు** : వార్షిక జోనల్ కాంట్రాక్ట్-ధారూర్ (మినహా) నుండి వాడి (మినహా) వరకు **సుమారు టెండరు విలువ:** రూ. 1,24,00,000/-, **బయానా** : రూ. 2,12,000/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలం:** లేదు.

1) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2) బయానాను ఆన్‌లైన్ చెల్లింపులు/BG ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
3) ఎటువంటి కారణాలు తెలియజేయకుండా టెండరును రద్దు చేయు హక్కు రైల్వే కలిగివుంది.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.

సీనియర్ DEN/Co-ord/సికింద్రాబాద్

ఇ-టెండరు నం. ELS-BZA-eTN-07-2024-25 తేది: 12.07.2024 PUB0675

దిగువ పనుల కోసం కింది సంతకందారు భారతరాష్ట్రపతి తరపున 02.08.2024న 15:00 గం॥ల వరకు ఇ-టెండరు కోరుతున్నారు

1. **టెండరు నం:** B/E.221/TRS/RC/508 ఇ-టెండర్ నం. ELS-BZA-eTN-07-2024-25 తేది: 12.07.2024 **పని పేరు:** రెండు (02) సంవత్సరాల కాలవ్యవధి కోసం ఎలక్ట్రిక్ లోకోషెడ్ విజయవాడ వద్ద BG ఎలక్ట్రికల్ లోకోమోటివ్స్ (WAP4, WAG5 WAP7 & WAG9 HC) యొక్క బోగీ ఫ్రేమ్స్ ఇంటర్మీడియెట్ ఓవర్ హాలింగ్ **పరిమాణం:** 120 నంబర్లు. **పూర్తిచేయు కాలం:** 24 నెలలు, **టెండరు విలువ (రూ):** 2,72,25,549/-, **బయానా (రూ):** 286100/-, **టెండరు డాక్యుమెంట్ ధర (రూ):** 0/-, **టెండరు ముగింపు తేది, సమయం:** 02-08-2024న 15 గం॥లు

1) కాగోరు టెండరుదార్లు ఏదేని టెండరు కోసం ఏవైనా మార్పులు/ సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించవలసినదిగా సూచించబడుచున్నారు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (TRS), (ELS), విజయవాడ

ఇ-టెండరు నోటీసు నం. ELS-BZA-eTN-08-2024-25 తేది: 12.07.2024 PUB0676

దిగువ పనుల కోసం కింది సంతకందారు భారతరాష్ట్రపతి తరపున 05.08.2024న 15:00 గం॥ల వరకు ఇ-టెండరు కోరుతున్నారు

1. **టెండరు నం:** B/E.221/TRS/RC/509 ఇ-టెండర్ నం. ELS-BZA-eTN-08-2024-25 తేది: 12.07.2024 **పని పేరు:** రెండు (02) సంవత్సరాల కాలవ్యవధి కోసం ఎలక్ట్రిక్ లోకోషెడ్ విజయవాడ వద్ద మేజర్ షెడ్యూల్స్ (PU & పెయింటింగ్-57 లోకోస్ & ఎనామిల్ పెయింటింగ్-37 లోకోస్)లో BG ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ యొక్క పెయింటింగ్, పరిమాణం: 94 లోకోస్, **పూర్తిచేయవలసిన కాలం:** 24 నెలలు, **టెండరు విలువ (రూ):** 6019002.75/-, **బయానా (రూ):** 120400/-, **టెండరు డాక్యుమెంట్ ధర (రూ):** 0/-, **టెండరు ముగింపు తేది & సమయం:** 05-08-2024న 15:00 గం॥లు

1) కాగోరు టెండరుదార్లు ఏదేని టెండరు కోసం ఏవైనా మార్పులు/ సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించవలసినదిగా సూచించబడుచున్నారు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (TRS), (ELS), విజయవాడ

నం. NW/148/WIII/Tender Notice/2024-25, తేది: 15.07.2024 PUB0680

టెండరు వివరాలను www.ireps.gov.inలో ఇంతకుముందే అప్‌లోడ్ చేయబడినవి.

1. **టెండరు నం.: T-202425-2-035,** అథారిటీ: Co-ord, పని వివరణ: జోన్ పనులు - 2024-25 సంవత్సరానికి నాందెడ్ డివిజన్‌లో వార్షిక సెక్షన్ కాంట్రాక్ట్స్: పూర్ణ నుండి పింపల్‌కుట్టి (పూర్ణ, నాందెడ్ మరియు పింపల్‌కుట్టి మినహా) స్టేషన్, సర్వీస్ బిల్డింగ్ మరియు కాలనీల జోనల్ పనులు. **టెండరు విలువ:** రూ.16239981.54, **బయానా** : రూ. 231200.00/-, **పూర్తిచేయు కాలం:** పన్నెండు నెలలు, **టెండర్ ఫారం ధర:** 0/-

2. **టెండరు నం.: T-202425-2-036,** అథారిటీ: Co-ord, **పని వివరణ:** జోన్ పనులు - 2024-25 సంవత్సరానికి నాందెడ్ డివిజన్‌లో వార్షిక సెక్షన్ కాంట్రాక్ట్స్, మల్‌సాయిలు నుండి అకోల (అకోల వద్ద SC రైల్వే సర్వీస్ బిల్డింగ్‌తో సహా) స్టేషన్, సర్వీస్ బిల్డింగ్ మరియు కాలనీల కొరకు జోనల్ పనులు. **టెండరు విలువ:** రూ. 11098970.41/-, **బయానా:** రూ. 205500.00/-, **పూర్తిచేయు కాలం:** పన్నెండు నెలలు, **టెండర్ ఫారం ధర:** 0/-

3. **టెండరు నం.: T-202425-2-037,** అథారిటీ: Co-ord, పని వివరణ: నాందెడ్ డివిజన్-Engg: DEN/NE/NED అధికార పరిధి, సెక్షన్ PAU-PMKT PAU మినహా మరియు సెక్షన్ MLSU-AK, MLSU మినహా, పరిధిలో బ్రిడ్జ్ జోనల్ పనులు. **టెండరు విలువ:** రూ. 50,00,000.00, **బయానా** : రూ. 1,00,000.00, **పూర్తిచేయు కాలం:** పన్నెండు నెలలు, **టెండర్ ఫారం ధర:** 0/-

1. **టెండరు నం.:** 1) T-202425-2-035, T-202425-2-036
ఇదే తరహా పని స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని సివిల్ ఇంజినీరింగ్ పని/జోనల్ మెయింటెనెన్స్ పనులు

2. **టెండరు నం.:** T-202425-2-037
ఇదే తరహా పని స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): లేదు

పై టెండర్ 05.08.2024న 15.00 గం.కు ముగించబడును.

A0861 **Sr. DEN/Co-ord/నాందెడ్**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https:// www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

బెంగళూరులో జరిగిన టైమ్స్ నౌ ఇండియా ఇన్‌ఫ్రా ట్రాన్స్‌పోర్టేషన్ సమ్మిట్‌లో ఇంపాక్టబుల్ ఇన్‌ఫ్రా లీడర్-2024 అవార్డు అందుకుంటున్న ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తదితరులు

ఐపీవోకి సాయి లైఫ్ సైన్సెస్!

న్యూఢిల్లీ, జూలై 15: హైదరాబాద్ కేంద్రస్థానంగా కార్యకలాపాలు అందిస్తున్న సాయి లైఫ్ సైన్సెస్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టబోతున్నది. ఇందుకు సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది కూడా. వ్యాపార విస్తరణకోసం అవసరమయ్యే నిధుల్లో రూ.800 కోట్ల నిధులను ఐపీవో ద్వారా సేకరించడానికి సిద్ధమైంది. ప్రమోటర్లు, షేరుహోల్డర్లు, ఇన్వెస్టర్ షేరుహోల్డర్లకు చెందిన 6.15 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించనున్నారు. వాటాలు విక్రయించనున్న ప్రమోటర్లలో సాయి క్విస్ట్ సైన్ ప్రైవేట్ లిమిటెడ్, టీపీజీ ఆసియా 8 ఎస్‌ఎఫ్ పీటీఈ లిమిటెడ్, హెచ్‌బీఎం ప్రైవేట్ ఈక్విటీ ఇండియాలు ఉన్నాయి.

బీవోబీ మాన్‌సూన్ ధమాకా డిపాజిట్ స్కీం

న్యూఢిల్లీ, జూలై 15: ప్రభుత్వ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ).. మాన్‌సూన్ ధమాకా డిపాజిట్ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీం కింద 399 రోజుల కాలపరిమితి కలిగిన రిటైల్ టర్మ్ డిపాజిట్లపై 7.25 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్న బ్యాంక్..333 రోజుల కాల పరిమితిపై 7.15 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది. అలాగే సీనియర్ సిటిజన్లకు అదనంగా మరో అర శాతం వడ్డీని చెల్లిస్తుండటంతో 7.65 శాతం నుంచి 7.75 శాతం మధ్యలో వడ్డీని ఆఫర్ చేస్తున్నది. రూ.3 కోట్ల లోపు టర్మ్ డిపాజిట్లకు ఈ ప్రత్యేక స్కీం వర్తించనున్నదని పేర్కొంది.

చెప్పేది విన్నాకే..

ఫ్రాడ్ రిస్క్ మేనేజ్‌మెంట్ మార్గదర్శకాలను మార్చిన ఆర్బీఐ

ముంబై, జూలై 15: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సోమవారం ఫ్రాడ్ రిస్క్ మేనేజ్‌మెంట్‌పై తమ మాస్టర్ డైరెక్షన్స్‌ను సవరించింది. ఏదైనా ఖాతాను మోసంగా ప్రకటించే ముందు సదరు ఖాతాదారుడు లేదా రుణగ్రహీత చెప్పేది బ్యాంకులు (రుణదాతలు) వినాలన్న సుప్రీం కోర్టు తీర్పు సిఫార్సు మేరకే ఈ మార్పులు చేసింది. ఎస్బీఐ, రాజేశ్ అగర్వాల్ కేసులో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. రుణగ్రహీతల హక్కులను గౌరవించాలని పేర్కొన్నది. ఈ క్రమంలోనే ఖాతాను మోసంగా వర్గీకరించే ముందు సదరు రుణగ్రహీత చెప్పినదాన్ని విని ఓ నిర్ణయానికి రావాలన్నది. దీంతో ఇకపై బ్యాంకులు దీన్ని అనుసరించాల్సిందేనంటూ ఆర్బీఐ తాజా మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

టీ హబ్‌ను ఇన్‌ఫ్రా కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డు వరించింది. కూరగాయల వ్యర్థాలను అధిక పోషక కంపోస్ట్ ఎరువుగా తయారు చేసి, వాటిని తిరిగి తమ ప్రాంగణంలో ఉన్న చెట్లకు వాడామని టీ హబ్ సీఈవో ఎంఎస్ రావు తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్ చేశామని, ఈ రెండు చర్యలకు గాను అవార్డు దక్కిందని ఆయన వెల్లడించారు.

టీసీఎస్‌లో ఫ్రెషర్లకు 40 వేల ఉద్యోగాలు!

న్యూఢిల్లీ, జూలై 15: దేశీయ టెక్నాలజీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)..ఫ్రెషర్లకు పెద్దపీట వేస్తున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 40 వేల మంది ఫ్రెషర్లను నియమించుకునేయోచనలో సంస్థ ఉన్నది. గత త్రైమాసికంలో కొత్తగా 5,452 మందిని రిక్రూట్ చేసుకోవడంతో మొత్తం సంఖ్య 6,06,998కి చేరుకున్నారు. ప్రపంచ ఐటీ రంగంలో గణనీయమైన మార్పులకు లోనవుతున్న ప్రస్తుత తరుణంలో భారత్ ప్రతిభకు కేంద్రంగా మారిందని, భవిష్యత్తులో మార్పులు వచ్చే అవకాశాలు కనిపించడం లేదని టీసీఎస్ సీహెచ్ఆర్వో మిలింద్ లక్కాడ్ తెలిపారు.

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రుపీ

మరో 10 పైసలు క్షీణించిన విలువ

83.61 స్థాయికి పతనం

ముంబై, జూలై 15: డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేని స్థాయికి దిగజారింది. సోమవారం ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ 83.61కి పడిపోయింది. గత శుక్రవారం ముగింపుతో చూస్తే 10 పైసలు తగ్గింది. ఒకానొక దశలో 83.62 స్థాయికి నష్టపోయింది. అయితే తిరిగి స్వల్పంగా కోలుకున్నది.

ద్రవ్యోల్బణం దెబ్బ

దేశీయంగా విజృంభిస్తున్న ద్రవ్యోల్బణం.. రూపాయిని ప్రభావితం చేస్తున్నట్టు బీఎన్పీ పరిబాస్‌కు చెందిన షేర్‌ఖాన్‌లో రిసెర్చ్ అనలిస్ట్‌గా ఉన్న అనుజ్ చౌదరి విశ్లేషించారు. ఈ క్రమంలోనే భారతీయ స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయి లాభాల్లో ముగిసినా.. ఆ ఉత్సాహాన్ని అందుకోలేకపోయినట్టు చెప్తున్నారు.

బొటానికల్ గార్డెన్‌కు ఐఎస్‌వో సర్టిఫికెట్

శేరిలింగంపల్లి, జూలై 15: కొత్తగూడ బొటానికల్ గార్డెన్, పాలపిట్ట సైక్లింగ్ పార్కులకు ప్రతిష్ఠాత్మక ఐఎస్‌వో సర్టిఫికెట్ లభించింది. తెలంగాణలో నాణ్యత ధ్రువీకరణ పొందిన మొదటి ఉద్యానవనంగా నిలిచింది. బాధ్యతాయుత మొక్కల పెంపకం, నిర్వహణ, ఆరోగ్యకరమైన ప్రకృతి పర్యావరణాన్ని కలిగిఉండడంపై ఈ ఐఎస్‌వో సర్టిఫికెట్ లభించింది. సోమవారం టీఎస్‌ఎఫ్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ ఈ సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

టమాటలు కోసే అగ్రిబోట్

- సరికొత్త ఐడియాలు.. నూతన ఆవిష్కరణలు
- ఐఐటీ హైదరాబాద్‌లో ఆకట్టుకున్న ఇన్నోవేషన్ డే

సంగారెడ్డి జూలై 15(నమస్తే తెలంగాణ): సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్ నూతన ఆవిష్కరణలకు వేదికగా మారుతున్నది. ఐఐటీ విద్యార్థులను పరిశోధనలు, నూతన ఆవిష్కరణలవైపు మళ్లించేలా ప్రతి ఏటా 'ఇన్నోవేషన్ డే'ను నిర్వహిస్తున్నది. సోమవారం ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో 'ఇన్నోవేషన్ డే-2024' నిర్వహించారు. హెచ్‌సీఎల్ ఫౌండర్ అజయ్‌చౌదరి, ఐఐటీహెచ్ పాలకవర్గం చైర్మన్ బీవీఆర్ మోహన్ రెడ్డి, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బీఎస్ మూర్తి 'ఇన్నోవేషన్ డే'ను ప్రారంభించారు. ఐఐటీ హైదరాబాద్, ఎన్ఐటీ విద్యార్థులు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులు మొత్తం 32 నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఆయా ఇంజినీరింగ్ కాలేజీల విద్యార్థులు, ప్రతినిధులు హాజరయ్యారు.



స్ట్రీట్ వెండర్ ఎలక్ట్రిక్ రిక్షా

టమాటలు పండించే రైతులు సాగు మొదలు పండిన టమాటాలు కోసేందుకు కూలీలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. రైతుల కష్టాలను గుర్తించిన ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ఎంటెక్ విద్యార్థి యువరాజ్, అగ్రి బీటెక్ విద్యార్థి శివ టమాటలు కోసేందుకు సెమి అటానమస్ అగ్రిబోట్‌ను తయారు చేశారు. అగ్రిబోట్ వాహనం పైన సెన్సర్లు, రోబోటిక్ ఆర్మ్ ఉంటాయి. బ్యాటరీతో నడిచే అగ్రిబోట్‌ను టమాటా చేనులో పంపగానే పండిన టమాటలను గుర్తించి కోస్తుంది. అలాగే వాటిని గ్రేడింగ్ చేసి క్రేట్(బాక్సులు)లో వేస్తుంది. పదిరోజుల్లో కూలీలు కోసే టమాటాలను అగ్రిబోట్ నాలుగు రోజుల్లో కోస్తుంది. టమాట సాగు చేసే రైతులకు ఉపయోకరంగా ఉండాలన్న సంకల్పంతో అగ్రిబోట్ తయారు చేశామని ఫామ్ హెల్ప్ స్టార్టప్ కంపెనీ ప్రారంభించిన యువరాజ్, శివ తెలిపారు.

మెట్లు ఎక్కేందుకు 'హెవిటీ ఆటోమేషన్'

ఎత్తైన భవనాల్లోకి సామగ్రి, పరికరాలు, దివ్యాంగులను సులువుగా చేర్చేందుకు 'హెవిటీ ఆటోమేషన్' స్టార్టప్ కంపెనీ సెమి అటానమస్ యంత్రం తయారు చేసింది. ఆపార్టుమెంట్లు ఇతర భవనాల్లో లిఫ్టుల్లో చేరవేయలేని సామగ్రి, పరికరాలను సులువుగా మెట్ల మార్గం నుంచి తరలించేలా ఈ యంత్రాన్ని తయారు చేసింది. ఈ యంత్రంపై గృహ వినియోగ సామగ్రి, పరికరాలు, దివ్యాంగులు, వృద్ధులను ఉంచి మెట్లపైకి చేరిస్తే అది తనంతట తానుగా 50 అంతస్తులపైకి తీసుకువెళ్తుందని ఆవిష్కర్త నిక్కీ ఠక్కర్ తెలిపారు.

రిమోట్‌తో అల్ట్రాసౌండ్ స్కానింగ్..

అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాలున్నప్పటికీ అత్యవసర సమయంలో రేడియాలజిస్టు లేకపోవటంతో గర్భిణులు, రోగులు ఇబ్బందులు పడుతుంటారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఐఐటీహెచ్‌కు చెందిన 'ప్లెబ్సి ఇన్నోవేషన్స్' స్టార్టప్ కంపెనీకి చెందిన ఐఐటీహెచ్ విద్యార్థి వివేక్ 'రోబోటిక్ అల్ట్రాసౌండ్ స్కానింగ్' యంత్రాన్ని తయారు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న రేడియాలజిస్టు మండలకేంద్రంలో ఉన్న రోబోటిక్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని రిమోట్ పద్ధతిలో వినియోగించి రోగులకు అవసరమైన స్కానింగ్ పరీక్షలు చేయవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో ఇది రోగులకు ఎంతో ఉపయోపడుతుందని ఆవిష్కర్త వివేక్ తెలిపారు.

వీధి వ్యాపారుల కోసం ఎలక్ట్రిక్ రిక్షా..

వీధి వ్యాపారులు కూరగాయలు ఇతర సరుకులను సులువుగా మార్కెట్‌కు తరలించేందుకు వీలుగా ఐఐటీహెచ్ ఇంక్యుబేట్ చేసిన 'ఆవిస ఆటోమోటివ్' స్టార్టప్ కంపెనీ ఎలక్ట్రిక్ రిక్షాను తయారు చేసింది. ఇది పూర్తిగా బ్యాటరీ ఆధారంగా నడుస్తుంది. ఒక్కసారి చార్జ్ చేస్తే గంటకు 45 కిలోమీటర్ల వేగంతో 100 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. స్ట్రీట్ వెండర్ ఎలక్ట్రిక్ రిక్షా వాడటం వల్ల వీధి వ్యాపారులు తక్కువ ఖర్చులో తమ సరుకులను మార్కెట్‌కు తీసుకెళ్లవచ్చని ఆవిష్కర్తలు పరేశ్ మిస్త్రీ, సాత్విక్ రెడ్డి, గోకుల్ తెలిపారు.



టమాటలు కోసే అగ్రిబోట్‌ను ప్రదర్శిస్తున్న ఇన్నోవేటర్స్

నేవీకోసం సరికొత్త ఫైర్‌రెసిస్ట్ సూట్..

నేవీ కోసం ఐఐటీ విద్యార్థి సుకృత్ సరికొత్త ఫైర్ రెసిస్టెంట్ సూట్‌ను తయారు చేశారు. ప్రస్తుతం ఇండియన్ నేవీ వార్‌షిప్, సబ్‌మెరైన్‌లో అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు వాటిని ఆర్పేందుకు నేవీ సిబ్బంది ఐదు కేజీలకుపైగా బరువున్న ఫైర్ రెసిస్టెన్స్ సూట్‌లను వాడుతారు. ఈ కష్టాలు తొలగించేలా వీరా స్టార్టప్ కంపెనీకి చెందిన సుకృత్ బృందం తేలికైన 'టార్‌డిగ్రేడ్' అనే ఫైర్ రెసిస్ట్ సూట్ తయారు చేశారు. సాఫ్ట్ కాంపోజిట్ ఫైబర్‌తో తయారు చేసిన ఈ సూట్ 1200 డిగ్రీ ఫారన్‌హీట్ వరకు వేడిని రెసిస్ట్ చేస్తుంది. దీని బరువు 2.3 కేజీలు మాత్రమే. దీంతో ఇది నేవీ, ఫైర్ ఫైటర్ సిబ్బంది మంటలు ఆర్పేందుకు సులువుగా వాడవచ్చని ఆవిష్కర్త సుకృత్ తెలిపారు. కొన్ని పరీక్షలు ముగిసిన వెంటనే సరికొత్త సూట్లను భారత నేవీకి అప్పగిస్తామని చెప్పారు.

ఆర్టీసీ బస్సు దగ్ధం.. ఇద్దరి పరిస్థితి విషమం

జడ్చర్ల, జూలై 15 : ఆర్టీసీ బస్సును డీసీఎం ఢీకొట్టిన ప్రమాదంలో బస్సు దగ్ధమైన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం బూరెడ్డిపల్లి సమీపంలోని ఎన్‌హెచ్-44పై ఆదివారం రాత్రి 2 గంటల సమయంలో చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. ఏపీలోని సత్యసాయి జిల్లా ధర్మవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆదివారం రాత్రి హైదరాబాద్ ఎంజీబీఎస్ నుంచి ధర్మవరానికి బయలుదేరింది. ఈ క్రమంలో బూరెడ్డిపల్లి సమీపంలో హైవేపై యూటర్న్ తీసుకుంటున్న డీసీఎం ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో అదుపుతప్పి కుడివైపున రోడ్డును దాటి కిందకు వెళ్లగా బస్సులో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన ప్రయాణికులు అద్దాలను పగులగొట్టుకొని బయటపడ్డారు. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి, ఎస్సై శివానందం, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. డ్రైవర్ సహా బస్సులో 37 మంది ప్రయాణిస్తుండగా.. 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు. వారిలో మైథిలి, లక్ష్మీదేవి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. ఘటనా స్థలాన్ని ఎస్పీ జానకి ముదావత్, డీఎస్పీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. జడ్చర్ల పోలీసులు కేసు నమోదు చేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ప్రొఫార్మా 10-01
బహిరంగ ప్రకటన PUB0681

దక్షిణ మధ్య రైల్వే లోని దిగువ సూచించిన సెక్షన్ యొక్క పూర్తి చెయ్యబడిన సెక్షన్ పైగల రైల్వే లైన్లు మరియు ఆవరణలు ఉపయోగించు వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది: 25000 ఓల్టులు, 50HZ, A.C. ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్ల నందు సెక్షన్‌కు ఎదురుగా తెలిపిన తేదీన లేదా ఆ తర్వాత విద్యుత్తు సరఫరా జరుగును. సదరు తేదీన మరియు సదరు తేది నుండి అన్ని వేళలా ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైనలో విద్యుత్తు సరఫరా జరుగుతున్నట్లుగా పరిగణించబడును మరియు అనధీకృత వ్యక్తి ఎవరూ సదరు ఓవర్ హెడ్ లైన్స్ సమీపంలో ప్రవేశించరాదు లేదా పనిచేయరాదు.

సెక్షన్	తేది
సికింద్రాబాద్ డివిజన్‌లోని భద్రాచలం రోడ్ మరియు మనుగూరు సెక్షన్ మధ్య ఒహెచ్‌ఇ మాస్ట్ లోకేషన్ 81/16 నుండి 102/16 వరకు పాండురంగాపురం మరియు మనుగూరు స్టేషన్ల మధ్య కొత్త ఫీడర్ వైర్ నందు విద్యుత్ సరఫరా జరుగును	17.07.2024

AC 25KV ట్రాక్షన్ యొక్క ప్రారంభం
ప్రొఫార్మా 10-02
"రహదారి వినియోగదారులకు హెచ్చరిక"

దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌లో భద్రాచలం రోడ్ మరియు మనుగూరు సెక్షన్ మధ్య ఒహెచ్‌ఇ మాస్ట్ లోకేషన్ 81/16 నుండి 102/16 వరకు పాండురంగాపురం మరియు మనుగూరు స్టేషన్ల మధ్య కొత్త ఫీడర్ వైర్ కొరకు 25KV AC యొక్క ప్రారంభానికి సంబంధించి ప్రజలకు సమాచారమిచ్చు నిమిత్తం ఈ విధంగా ప్రకటించడమైనది, లైవ్ ట్రాక్షన్ వైర్ యొక్క ప్రమాదకర సమీపానికి వెళ్లకుండా అత్యధిక ఎత్తుగల లోడ్స్‌తో వెళ్ళు వాహనములను నివారించు నిమిత్తం రోడ్డు లెవల్‌కు ఎగువన 4.67 మీటర్ల స్పష్టమైన గరిష్ట ఎత్తుతో అన్ని లెవల్ క్రాసింగ్స్ వద్ద హైట్‌గేజ్‌లు స్థాపించబడినవి.
లోడ్‌తో వెళ్లు వాహనముల యొక్క కార్యార్థం కొరకు పైన నిర్దిష్టపరచిన ఎత్తుని గమనించవలసిందిగా మరియు రహదారి వాహనములనందు తీసుకెళ్లు లోడ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ హైట్ గేజ్‌లను అతిక్రమించ రాదని ప్రజలకు ఇందుమూలంగా ప్రకటించడమైనది.
అత్యధిక ఎత్తుతో కూడిన లోడ్‌తో వెల్లినచో సంభవించే ప్రమాదాలు దిగువ విధంగా ఉంటాయి:
1. హైట్‌గేజ్‌కు ప్రమాదం మరియు తదుపరి రహదారికి మరియు అలాగే రైల్వే లైన్‌కు అవరోధం కలుగుతుంది.
2. వాహనములపై తీసుకెళ్ళు సామాగ్రికి లేదా పరికరాలకు లేదా వాహనములకు సైతం ప్రమాదం సంభవించవచ్చు.
3. కండక్టర్లను తాకుట లేదా వాటి యొక్క ప్రమాదకర సమీపానికి వెళ్లు కారణంగా అగ్ని ప్రమాదం సంభవించవచ్చు మరియు ప్రాణాంతకం కావచ్చు. **విద్యుత్ సరఫరా జరుగు తేది: 17-07-2024**

A0872 **సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్) సికింద్రాబాద్.**